ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.14.12.2024 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో పరిస్థితులను స్వయంగా అంచనా వేయడానికి ముఖ్యమంత్రి సహా మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు గురుకుల పాఠశాలలను సందర్శిస్తున్నారు.
2. రాష్ట్ర ప్రభుత్వం కేవలం మొక్కుబడిగా గురుకుల సందర్శన నిర్వహించకుండ, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు కోరారు.
3. నిరంతరం మారుతున్న యుద్ధ రీతులకు అనుగుణంగా నైపుణ్యాలను పెంచుకోవాలని ఎయిర్ చీఫ్ మార్షల్ AP సింగ్ ఫ్లైట్ క్యాడెట్స్ కు పిలుపునిచ్చారు.
4. సంధ్య థియేటర్ తొక్కిసలాట వ్యవహారంలో నటుడు అల్లు అర్జున్ తో పాటు మరో ఇద్దరు ఈ ఉదయం బెయిల్ పై విడుదలయ్యారు.

----------------------------

**CM GURUKULA**

రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో పరిస్థితులను స్వయంగా అంచనా వేయడానికి ముఖ్యమంత్రి సహా మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు

గురుకులను సందర్శిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొయినాబాద్-చిలుకూరులోని గురుకుల పాఠశాలను సందర్శిస్తున్నారు. గురుకులాల్లో పాఠశాలల్లో కామన్ డైట్ మెనూను ప్రారంభించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లాలోని మధిరతో పాటు బోనకల్ మండలాల్లోని గురుకుల పాఠశాలల్లో పర్యటిస్తున్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట మండలం గండుగపల్లి ఏకలవ్య మోడల్ పాఠశాలలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కామన్ మెనూ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కలిసి పాల్గొన్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ షేక్‌పేట గురుకుల పాఠశాలను సందర్శించారు. తరగతి గదిలో డిజిటల్ బోర్డు పనితీరు పరిశీలించిన అనంతరం, విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలలో ప్రభుత్వం ప్రకటించిన కొత్త మెనూను టిఎస్ఎస్పిడిసిఎల్ సిఎండి, ముషరాఫ్ అలీ ప్రారంభించారు. ఈ మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలు ఈ హాస్టల్ ను సందర్శించనున్నారు.

జనగామ జిల్లా లోని నమిలిగొండలో ఉన్న టీజీఎంఆర్ఈఐఎస్ పాఠశాల, బాలికల జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించారు.

ముందుగా విద్యార్థుల నివాస గదులను, ఆర్ఓ ప్లాంట్, వంట గదిని పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాస్మోటిక్స్ పై 60%,డైట్ పై 40% చార్జీల ను రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని కలెక్టర్ చెప్పారు.

**Desk, PTC/ Badradri, yadadri, jangam**

---------------------------

**HARISH RAO**

వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురై హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని లీలావతిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

అనంతరం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ... నిధులు విడుదల చేయకుండా, పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులను ఇబ్బందికి గురిచేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధుల గురుకుల సందర్శన స్వాగతిస్తున్నామని, కేవలం మొక్కుబడి సందర్శన చేయకుండా, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్యం విద్యార్థుల ప్రాణాలు తీసుకుంటోందని పేర్కొన్నారు.

**Desk**

----------------------------

**Passing Out Parade Air force:**

భారత వాయుసేనలోని వివిధ విభాగాలలో శిక్షణ ముగించుకున్న 200 మంది ఫ్లైగా ఫ్లైట్ కాడెట్స్ కు ఛీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్, ఎయిర్ ఛీఫ్ మార్షల్ AP సింగ్ వింగ్స్ ప్రదానం చేశారు. హైదరాబాద్ సమీపంలోని ఎయిర్ ఫోర్స్ అకాడమీలో శిక్షణ ముగించుకున్న ఫ్లైట్ క్యాడెట్స్ ఈ ఉదయం చేసిన పాసింగ్ అవుట్ పెరేడ్ ను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిరంతరం మారుతున్న యుద్ధ రీతులు, విస్తరిస్తున్న వైమానిక దళ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు.

**( Sound Byte- Parade music- AP Singh- Parade Music)**

అంతకు ముందు, ఫ్లైట్ కేడెట్లు నిర్వహించిన కవాతుకు పరాగ్ ధనకర్ నేతృత్వం వహించారు. అకాడమీ డైరెక్టర్ శిక్షణ ముగించుకున్న ఫ్లైయింగ్ ఆఫీసర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సారంగ్ హెలికాప్టర్లు, సూర్యకిరణ్, సుఖోయ్ యుద్ధ విమానాలు చేసిన విన్యాసాలూ సందర్శకులను అబ్బుర పరిచాయి.

**MSL**

-------------------------------------

**PRESIDENT OF INDIA:**

శీతాకాలం విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం హైదరాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం చేరుకుంటారు. రాష్ట్రపతి పర్యటన కోసం విస్తృతంగా ఏర్పాట్లు చేశారు. ఈనెల 21వ తేదీ వరకు రాష్ట్రపతి శీతాకాలం విడిది కొనసాగుతుంది.

**Desk**

-------------------------

**GROUP 2**

రేపు, ఎల్లుండి జరగనున్న గ్రూప్-2 పరీక్షలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఓ.ఎం.ఆర్ పద్ధతిలో జరిగే ఈ పరీక్ష కోసం రాష్ట్ర వ్యాప్తంగా 13 వందల 68 కేంద్రాలు ఏర్పాటు చేసింది. 783 గ్రూప్ -2 పోస్టుల కోసం నోటిఫికేషన్ విడుదల చేయగా, సుమారు 5 లక్షల 52 వేల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

కాగా, గ్రూప్-2 లో మొత్తం 4 పేపర్లు ఉంటాయి. రేపు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 ఉంటుంది. ఎల్లుండి పేపర్3, 4 పరీక్షలు జరుగుతాయి.

**DESK**

------------------------------

**ALLU ARJUN**

హైదరాబాద్ లోని సంధ్య థియేటర్ తొక్కిసలాట వ్యవహారంలో టాలివుడ్ నటుడు అల్లు అర్జున్ తో పాటు మరో ఇద్దరిని ఈ తెలిలవారిజామున బెయిల్ పై విడుదల చేసినట్లు చంచల్ గూడ జైలు అధికారులు తెలిపారు. నిన్న రాత్రి 10 గంటల తర్వాత బెయిల్ అందడంతో... ఈ తెల్లవారుజామున విడుదల చేసినట్లు పేర్కొన్నారు. డిసెంబర్ నాలుగో తేదిన పుష్ప-2 ప్రత్యేక షో సమయంలో సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మహిళ మరణించిన కేసులో అల్లు అర్జున్

కు నాంపల్లి కోర్టు నిన్న 14 రోజుల రిమాండ్ విధించడంతో పోలీసులు జైలుకు తరలించారు. అదే సమయంలో అల్లు అర్జున్ వేసిన క్వాష్ పిటిషన్ ను విచారించిన తెలంగాణ హైకోర్టు, మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కాగా, జైలు నుంచి ఇంటికి చేరుకున్న అల్లు అర్జున్ మీడియాతో మాట్లాడుతూ...చట్టాన్ని గౌరవించి విచారణకు సహకరిస్తానని చెప్పారు.

**Desk**

-------------------------------

**WARANGAL**

వరంగల్ హనుమకొండ జిల్లాల్లోని న్యాయస్థానాలలో ఈ రోజు జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారు. వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సదన్ లో రెండు జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఇతర న్యాయమూర్తులతో పాటు పాలనాధికారులు పోలీస్ కమిషనర్ పాల్గొని జాతీయ లోక్ అదాలత్ ను లాంఛనంగా ప్రారంభించారు.

**పీటీసీ, వరంగల్**

-----------------------

**జాతీయ లోక్ అదాలత్ నిర్మల్**

జాతీయ లోక్ అదాలత్ లో సివిల్, యాక్సిడెంట్లకు సంబంధించి క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవచ్చని నిర్మల్ జిల్లా జడ్జి కర్ణ కుమార్ అన్నారు. ఈ ఉదయం జాతీయ లోకల్ అదాలత్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడుతూ... నిర్మల్, ఖానాపూర్, బైంసా పట్టణాల్లో నిర్వహిస్తున్న లోక్ అదాలత్ కార్యక్రమంలో

సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కేసులను కక్షిదారులు వేగంగా, సామరస్యంగా పరిష్కరించుకోవచ్చని సూచించారు.

**PTC, NIRMAL**

------------------------

**నిర్మల్**

తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు ఈరోజు నిర్మల్ జిల్లాలో మోకాళ్ళపై నిలబడి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**నిర్మల్, పీటీసీ**

------------------------------

**WEATHER UPDATE**

రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. రేపటి నుంచి పల్లు జిల్లాల్లో ఉదయం వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్ర తెలియజేసింది. రానున్న రెండు రోజుల్లో రాష్ట్రంలో సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీల సెల్సియస్ వరకు తక్కువ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. గడిచిన 24 గంటల్లో ఆదిలాబాదులో 8.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదయ్యింది. మెదక్ లో 12, హనమ్మకొండ లో 12.5, రామగుండంలో 13.4, నిజమాబాద్ 13.9, దుండిగల్ లో 14.8, హకీంపేట్ లో 15.4 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

**PN**

-------------------------------------

**RTC**

హైదరాబాద్ శివారులోని లింగంపల్లి నుంచి శంషాబాద్ లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి రేపటి నుంచి పుష్పక్ బస్సు సర్వీసులను ప్రారంభిస్తున్నామని ఆర్టీసీ ఈడీ వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

**PN**

------------------------

**ADHAAR**

ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు ఇచ్చిన గడువును వచ్చే ఏడాది జూన్ 14 వరకు పెంచుతున్నట్లు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ తెలిపింది. గడువు ఈ రోజుతో ముగుస్తుందని ముందుగా ప్రకటించగా, పౌరుల సౌలభ్యం కోసం మరోమారు గడువు పెంచినట్లు పేర్కొంది.

"X"

----------------------------